కేశవరా వన్నాడు:-"చిన్న చిన్న రోగాల్ని పోగొట్టే చిట్కా వైద్యాలు ఇళ్ళలోంచి మరుగైపోయి చాలా కాలమైంది. మన ఖర్మ కాలి జీలకర్ర లేహ్యం పేరుతో జీలకర్ర కాడల్ని లేహ్యం చే ిన అమ్మే కంపెనీలు తయారయ్యాయి. ప్రజలు కూడా తాత్కాలిక రోగ నిదానమే ప్రధాన మనుకుంటూ సూదిమందులకే ఎగబడుతున్నారు. కనక దేశీయమైన ఆయుర్వేదం ఆఖరి వాయువు పీలుస్తోంది. ఈ ిథతిలో పది మందికీ చేతనైనంతా సాయపడదామని నేను హెూమియోపతిలో కృషి చేస్తున్నాను. ఇదే మన కిప్పుడు చవగ్గా అందుబాటులో ఉన్న వైద్యం. నీ కడుపు నెప్పి పోగొడతాను-నా మందు తీసుకుంటావా?"

సుకుమార్ ిగ్గు పడ్డాడు. తరవాత మొహమట పడ్డాడు. ఆ తరవాత ఇబ్బందిగా మొహం పెట్టి అన్నాడు: "అ(- నీకు శ్రమెందుకులే- హెల్త్ సెంటర్లో తగ్గకపోతే నీ దగ్గిరికి వస్తాన్లే."

"ఇప్పుడు నా మందుతో మూ డు రోజుల్లో తగ్గే రోగం అల్లోపతి వాడాక మూ డు నెల్లూ. మూ డే ళ్ళూ కూడా పట్టొచ్చు... నీ ఇష్టం!" కేశవరావు మిత్రు డింట్లోంచి బయటికి నడిచాడు.

సుకుమార్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కి బయల్దేరాడు.

**          **          **

డాక్టర్తో సుకుమార్ అన్నాడు: "నాలో కడుపు నెప్పి ప్రవేశించింది. తానుకూడా ఉండక తప్పదంటోంది. తొంభైతొమ్మిది నించీ వంద దాకా ఉంటూన్న జ్వరం. ఈ రెంటికీ ఒక టైమంటూ లేదు. రోజులో ఎప్పుడైనా ఒక్కత్తే రావచ్చు. రెండూ రావచ్చు. జంటగానూ రాకపోవచ్చు. ఈ రెంటీ మధ్యా నలిగి ఆకలి పారిపోయింది. దాంతో నా కెప్పుడూ చిరాగ్గా ఉంటోంది. మీ చేత్తో రెండు సూదులు గుచ్చండి. డాక్టరుగారూ!"

డాక్టరు నవ్వి అన్నాడు: "మొత్తానికి తెలుగు మాస్టా రనిపించారు!...సూదు లక్కర్లేదులెండి. పారా సెట్‌మాల్ రోజుకు మూ డేసుకోండి- జ్వరం పారిపోతుంది. బి.కాంప్లెక్స్ మూ డేసుకోండి- నీరసం రారెత్తిపోతుంది. వారం తరవాత వచ్చి కనిపించండి- కలి ిస తాగుదాం కాఫీ!"

సుకుమార్‌కూడా నవ్వి అన్నాడు: "ఇంజక్షన్ ఇవ్వనంటారా...సరే. మరి. పథ్యం మాటేమిటీ?"

"ఘనం పడకూడదు. ద్రవం మీ ఇష్టం. ఐ మీన్... పాలూ. పళ్ళరసమూ . మజ్జిగా. బార్లీ వగైరా వగైరా తీసుకోండి."

"సరే. వారం తరవాత నవ్వుతూ నేను మీ ధగ్గిరికి రావాలని ఆశించండి. వస్తాను." సుకుమార్ లేచి బయట కొచ్చాడు.


రోడ్డుమీద షాపులో పారా సెట్‌మాల్ బిళ్ళ ల్లేవు. చింతలపూడి వెళ్ళే వాణ్ణెవణ్ణో బతిమాలి వాడిచేత తెప్పించుకున్నాడు.

**          **          **

నీరసం మొహంతో ఎనిమిదో రోజున మళ్ళీ హెల్త్ సెంటర్ కెళ్ళాడు సుకుమార్.

"ఎట్లా ఉంది?" అడిగాడు డాక్టరు.

"అట్లాగే ఉంది. జ్వరం తగ్గలేదు. ఆకలి



పెరగలేదు. అసలు తినాలనే అనిపించటం లేదు."

"అరె... మలేరియా తగిలిందేమో! ఏదీ... మీ చెయ్యిటివ్వండి."

డాక్టరు సుకుమార్ రక్తం తీసి పరీక్ష చేశాడు. శుభవార్త చెప్పాడు: "గుడ్! మీ కొచ్చింది మలేరియా కాదు. ఇదేదో ఆకతాయి డింగీ జ్వరం. కనక లెడర్ మైసిన్ గొట్టాలు రోజుకు ఆరు వేసుకోండి. వారం తరవాత మళ్ళీ కనిపించండి. పథ్యం మానకండి."

మళ్ళీ వారం తిరిగేసరికి నీరసించిపోయి, 'ఇప్పుడా, అప్పుడా' అన్నట్టు తూలుకుంటూ డాక్టర్ దగ్గరి కెళ్ళాడు సుకుమార్.

డాక్టరు సుకుమార్‌ని దగ్గమన్నాడు- వొంగోమన్నాడు- ముక్కమన్నాడు- బోర్లా పడుకోమన్నాడు. పక్క కెళ్ళి మూత్రం పట్టుకుని రమ్మన్నాడు. ఆఖరికి తేల్చేశాడు. "ప్చ్! దురదృష్టం!...ఇది క్రానిక్ గాస్ట్రైటిస్! మొండివ్యాధి! దీని మందులు మన లింగపాలెంలో దొరకట్లేదు- చింతలపూడిలోనూ లేవట."

"ఏం రోగ మన్నారు?"

"ఏదో రోగం! అదిక్కడ తగ్గటం కష్టం. ఏలూ రెళ్ళాలి- మీ ఇష్టం!"

కళ్ళు తిరుగుతూండగా అట్లా తూల్తూనే సుకుమార్ మర్నాడు పొద్దున ఏలూరుకు బస్సెక్కాడు.

** ** **

ఏలూరు హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్లో ఎలిమెంటరీ డిజార్డర్స్ చూసే అవుట్ పేషెంట్ డాక్టరు సుకుమార్‌కు రక్త, కఫ, మల, మూత్ర, హృదయకోశ, బీజకోశ వగైరా సమస్త కోశ పరీక్షలూ చేశాడు. "నీ కొచ్చింది అపెండిసైటిస్! ఫో- తక్షణం సర్జరీ వార్డులో బెడ్ ఎక్కేయ్. రేపే నీ క్కడుపు కోత! ఏమీ తినకు! ఛస్తే తినకు! నథింగ్ బై మౌత్!" అన్నాడు. సుకుమార్‌ని సర్జికల్ వార్డుకు పంపించేశాడు.

సుకుమార్‌కు తారెత్తింది. 'పిల్లలూ! నా వల్ల వంశవృద్ధి దేవు డెరుగు... నా కసలు పెళ్ళే కాలేదే! ప్రేమ పాయసాన్ని గిన్నె అంచులో నయినా రుచి చూళ్ళేదే! పాతికేళ్ళ పడుచు ప్రాయం పెఠేల్‌మని పొద్దుటికి పేలిపోవటమే! ఓరి దేవుడో! ఏమిటి నాకీ శిక్ష!' అని లోపల్లోపల తల్లడిల్లిపోయాడు. 'తప్పదు- బతికుంటే బలుసు వారమ్మాయి ఎవత్తో నన్ను చేసుకోకపోదు. కనక కడుపుక్కోత పడ్డా పర్వాలేదులే' అనుకుంటూ తిన్నగా బెడ్ ఎక్కేశాడు. వార్డ్ బాయ్‌ని బతిమాలి పోస్టాఫీసుకు పంపించి, లింగపాలానికి టెలిగ్రామ్ ఒకటి కొట్టించాడు. "అయిపోయింది- అంతా అయిపోయింది! నాకు కడుపు కోత తప్పదట! అంతా సిద్ధం చేసుకుని అంతా వచ్చేయండి. నాకు మీ ఆఖరి చూపు దక్క నివ్వండి!" అని.

** ** **

వార్డు నర్సులు- ఆడవాళ్ళు- మధ్యాహ్నం డ్యూటీలు మారారు. కొత్త నర్సు సర్జరీ వార్డులో కొస్తూనే సుకుమార్‌ని చూసి ముందర అదిరిపోయి, తరవాత తెల్లబోయి, తరవాత తేరుకొని అంది: "మీరు..."

"అవును... నేను... నేనే... సుకుమార్‌ని."

"సుకుమార్‌గా రేనా!... నే ననుకుంటూనే ఉన్నాను! ఎంతదృష్టం! సినిమాస్టార్స్‌కు ఈ వార్డేంటి, సార్! ఆగండి- మీకు స్పెషల్ వార్డు రికమెండ్ చేస్తాను" అంది.

సుకుమార్‌కి అర్థమైంది. "నేను సినిమాస్టార్‌ని కాను. లింగపాలెం హైస్కూల్లో తెలుగు మాస్టర్ని" అన్నాడు.

ఆ నర్సు మొహం చటుక్కున మాడిపోయింది. విసురుగా తిరగటం మొదలు పెట్టింది. టెంపరేచరు తీసింది. కేస్ షీట్ మీద ఏదో రాసింది. "మీ వాళ్ళెవ్వరూ లేరా? మీ భార్యా పిల్లలూ..."

"నా కింకా పెళ్ళి కాలేదు. మిగతా వాళ్ళు లింగపాలెంనించి రాత్రికి రావాలి."

ఆ నర్సు మొహం చటుక్కున వికసించింది. ప్రసన్నంగా చూసి వెళ్ళిపోయింది.

కా స్సేపటికి ట్రాలీమీద బ్రెడ్డూ, పాలూ వచ్చాయి. ఆయా ఇతని కప్‌బోర్డు మీద ఇతని వాటాలు పెట్టి వెళ్ళిపోయాడు. బ్రెడ్ అందుకొని తినబోయాడు సుకుమార్. హఠాత్తుగా ఊడిపడింది నర్సు. "అమ్మమ్మో! రేపు మర్నింగ్ ఆపరేష నయ్యేదాకా ఏమీ తినకూడదు. తెలిసి తెలిసీ తప్పు చేస్తారా! తప్పుకాదూ!" ఇట్లా అంటూ ఓరగా చూస్తూ అతని చేతికి తన చేతిని తగిలిస్తూ ఆ బ్రెడ్ లాక్కుంది.



హతాశుడయాడు సుకుమార్. పొద్దున్నెప్పుడో లింగపాలెంలో తిన్న తిండి! దీనికి తోడు పొద్దున్నించీ ఆపరేషన్‌ను గురించిన ఆందోళన! అసలు పదిహేను రోజుల్నుంచీ మింగుతున్న గొట్టాల వికారం! వెరసి ఇప్పుడు గుండెలో దడ, కళ్ళు తిరుగుడు వగైరా వగైరా!

రాత్రికి మళ్ళీ నర్సులు డ్యూటీ మారారు. కానీ ఈ నర్సు మాత్రం వార్డులోనే ఉండిపోయింది. మఝూలు చీరె, జాకెట్టు వేసుకుని, పౌడర్ పూసుకుని, పూలు పెట్టుకుని నెమ్మదిగా వచ్చి సుకుమార్

బెడ్ పక్కన స్టూలు మీద కూర్చుంది. ముసిముసి నవ్వులు నవ్వుతూ- "ఏం కంగారు పడకండి. మాస్టారూ! మనిషన్నాక రోగాలు తప్పవు. వయస్సు పెరిగే కొద్దీ అవి పెరగటమూ తప్పదు! అది వయస్సు తప్పు. మంది కాదు. ఏమంటారు!" అని ఓరగా చూసి మళ్ళీ అంది: "అపెండిసైటిస్ ఆపరేషన్‌కి కడుపుని చానా సన్నగ కోస్తారు. మళ్ళీ కుట్టేస్తార్లెండి. వారం, పది రోజులకి అతుక్కుంటుంది. అన్నట్టు నేను బి.ఎ. చదూకున్నాను. నాకు ముగ్గురు చెల్లాయిలూ, ఒక తమ్ముడూను! ఏదో చేస్తున్నాను గానీ, నా కసలీ ఉద్యోగమంటే ఇష్టం లేదండీ! కొంచెం సంగీతమూ అదీ నేర్చుకున్నాన్లెండి! ఏదో నా మంచితనం గ్రహించి, నన్ను నన్నుగా అర్థం చేసుకుని పెళ్ళి చేసుకునే యువకుడుంటే, ఆ భర్త సేవ చేసుకుంటూ సెటిలయిపోదా మనుకుంటున్నాను ఇవన్నీ మీ కెందుకు చెబుతున్నానంటే, అసలు మాదీ లింగపాలెమే! మా తాతగారూ, మీ తాతగారూ సవతి అన్నదమ్ముల మనవలు. మీ రిచ్చిన అడ్రసు చూస్తే తెలిసిపోయింది! నా చిన్నప్పుడు మా నాన్నగారూ, మేమూ ఏలూరొచ్చాం. అదేంటి, అట్లా మొహం పెట్టేశారు? వికారంగా ఉందా? అయ్యో! నీరసంగా ఉంది కాబోలు! గ్లూకోజింజక్షనిస్తా నాగండి!"

నర్స్ వెళ్ళి సిరింజితో గ్లూకోజు తెచ్చింది. సుకుమార్ చేతిని చాపి దాన్ని గోముగా రెండు సార్లు రాసింది. గిలిగింత లొచ్చి సుకుమార్ చటుక్కున చేతిని వెనక్కి లాక్కున్నాడు. ఆ విసురుకు నర్స్ చేతిలోని సిరింజి ఎగిరి అతని పొట్టమీద పడింది. సూది గుచ్చుకుంది. అతను "బాబోయ్" అన్నాడు. అతని బొడ్డును ఒక చేత్తో పట్టుకుని, రెండో చేత్తో సిరంజి తియ్యబోయింది నర్స్.

అతనికి మళ్ళీ గిలిగింత అనిపించి మళ్ళీ "ఇహిహీ... హుహూం" అంటూ పక్కకి దొర్లాడు. బెడ్‌మీంచి కింద పడ్డాడు!

ఒంట్లో నీరసంతోనూ, మనస్సులో క్షోభతోనూ కుమిలిపోతూన్న సుకుమార్‌కి ఈ నర్సు మాటలు గోరుచుట్టు మీద రోకలి పోటనిపించి ఇప్పటికే చిరాగ్గా ఉంది. ఈ సూది గుచ్చుకోవటం, కిందపడటం గోలతో కాసేపటి దాకా మాట్లాడ్లేకపోయాడు.

పావు గంట కల్లా జ్వరం సర్రున నూటరెండుకు దేకింది. నర్సు హడిలిపోయి నైట్ డ్యూటీ డాక్టర్ని పిలుచుకొచ్చింది. కాసేపటికి సుకుమార్ మగత నిద్రలోకి జారుకున్నాడు. మరి కాసేపటికి అతని తల్లీ, తండ్రీ వచ్చారు.

మరి కాసేపటికి ఆ డాక్టరే వచ్చి పరీక్ష చేసి "ఇది అపెండిసైటిస్ కేసు కాదు. మామూలు జ్వరం కేసు. ఆపరేషన్ అనవసరం. మెడికల్ వార్డుకు మార్చాలి" అని చెప్పి కేస్ షీట్ మీద రాసేసి వెళ్ళిపోయాడు.

ఆ రాత్రికి రాత్రి సుకుమార్ సర్జికల్ వార్డు నించి మెడికల్ వార్డుకు మార్చబడ్డాడు.

** ** **

తెల్లారిన తరవాత పది గంటలకి మళ్ళీ రాత్రి డాక్టరే వచ్చి చూసి, "నీకు టి.బి. అని నా అనుమానం. ఏడు రక్త పరీక్షలు చెయ్యాలి. ఇవ్వాళ ఆదివారం. లాబ్ సెక్షనుకు సెలవు. రేపు చూద్దాం" అని కేస్ షీట్లో "ఫీవర్... పెండింగ్ అబ్జర్వేషన్ అండ్ డయాగ్నసిస్-ఎక్స్-రే ఇన్వెస్టిగేషన్స్ ఫర్ టి.బి." అని రాసేసి సుకుమార్‌తో, "తిను. తెగ తిను! ఏం కావాలంటే అది తిను!" అని చెప్పి వెళ్ళిపోయాడు.

కాసేపటికి నానబెట్టిన సెనగలూ, బ్రెడ్డూ వచ్చాయి. సుకుమార్ ఆబగా అవి తిన్నాడు. పాలు తాగాడు. ఇంకేమీ తిన బుద్ధి కాలేదు. అతని గుండెలో కొత్త గుబులు మొదలైంది. ఇది ఆకలి బాధ కాదు. నీరసమూ కాదు. టి.బి. వ్యథ! తనకి టి.బి. ఏమిటి! పొరపాటునైనా ఏనాడూ తను సిగరెట్ తాగలేదే! చెడు తిరుగుడు మాట అసలెత్తే పనే లేదు- తనంతటి నియమవంతుడు భూమ్మీ దుండడు! పోనీ, ఏ జూటు మిల్లులోనో ఉద్యోగమేమో, ఆ పీచు లోపలికి దూరిందనుకోవటానికి తను చేసేది బడి పంతులుద్యోగం. అదయినా లింగపాలెమనే మారుమూల గ్రామంలో! ఎందుకు, ఎందుకు తనకు టి.బి. వచ్చినట్టు! తనను కన్నవాళ్ళ కడుపులో చిచ్చు పెట్టేందుకా? పెళ్ళి కావల్సిన చెల్లెళ్ళని అరడి పెట్టేందుకా? బావురుమని ఏడవాలనిపించింది సుకుమార్‌కి.

ఆ రాత్రికి ఎక్స్‌ట్రా పాలూ, రొట్టె, గుడ్లూ వగైరాలు దండిగా వచ్చి పడ్డాయి. అతను ఒక్కటీ ముట్టుకో లేదు. అన్నీ పక్క బెడ్‌లో వాడి కిచ్చేశాడు.

తెల్లారింది. లాబ్ టెక్నీషియన్ వచ్చి సుకుమార్ రక్తం తీసుకెళ్ళాడు. సాయంకాలానికి అన్ని టెస్ట్‌ల ఫలితాలూ వచ్చాయి. రాత్రికి డాక్టరొచ్చి


గృహిణుల
ఆదరాభిమానాలు అందుకొన్న
శాంత టిల్టింగ్ వెట్‌గ్రైండర్



santha




ధృఢమైన మోటారుతో పని చేస్తుంది.
నిశ్శబ్దమైన చలనం, 11-12 నిముషాలలో పిండి తయారీ, శుభ్రపరచడం ఎంతో తేలిక,
ఆకర్షణీయమైన రంగులలో 1 లీటరు, $1\frac{1}{2}$ లీటరు, 2 లీటర్ల సైజులలో
అన్ని పట్టణములందు లభించును.

SUVARNA/PUSHPA

కంపెనీ బ్రాంచి ఆఫీస్:
SANTHA INDUSTRIALS
2-146/3 PATAMATA
OPP. DURGAMAHAL VIJAYAWADA-6
OUR SERVICE IS PROMPT. DO NOT INSURE IT



..... DELUXE .....
MINI PRINTING PRESS




▶ EXPERTLY DESIGNED
▶ SUPERIOR QUALITY

A FRIEND IN NEED

A set of Rubber English Types with Accessories

ధర రూ. 40/- ( (పోస్టేజితో) )

రంగుల్లో అచ్చుయ్యే విధానం మరియు తయారీ ఇంగ్లీములో
వి.పి./పార్సెల్ కోసం వ్రాయండి!

- రబ్బరు స్టాంపులు
- విజిటింగ్ కార్డ్స్
- లెటర్ పాడ్స్

Young India Trading Corporation
161/1, Mahatma Gandhi Road, Calcutta-700007.

ఫెళ్ళున నవ్వి, "నీకు టి.బి. ఇంకా రాలేదు. వచ్చేందుకు అన్నమా ప్రయత్నిస్తోంది. ముందుగా ఇస్నోఫేలియా వచ్చేసింది. పన్నెండు పైనుంటుంది. మామూలుగా నాలుగూ ఎనిమిదిల మధ్య ఉండాలనుకో. ఇంకిప్పుడు కొత్తగా అయిదు బ్లడ్ టెస్టులు చెయ్యాలి" అంటూ కేస్ షీట్ మీద రాసేసి, ఏదో అనబోతున్న సుకుమార్‌తో, "ఇక్కడే ఉండాలమ్మా నువ్వు!" అని హడావిడిగా వెళ్ళిపోయాడు.

సుకుమార్ మనసు ఏకంగా కొంచెం స్తిమితపడ్డాడు. ఆనందంతో పూర్తిగా గాలి పీల్చుకోబోయాడు. గుండె పట్టేసినట్లయి దగ్గొచ్చింది. ఈమధ్య కొన్ని యుగాలుగా తిండి తినడం లేదనే విషయం అతనికి జ్ఞాపకం వచ్చింది. రొట్టె, పాలు వెగటనిపించాయి. బయటినించి కొబ్బరి బొండాలు తెప్పించుకొని తాగాడు.

మళ్ళీ తెల్లారింది. మళ్ళీ లాబ్ టెక్నీషియనొచ్చి సుకుమార్ దగ్గర రక్తం తియ్యబోయాడు. రాలేదు. "నీ దగ్గర రక్తమే లేదు. టెస్టేం చెయ్యను. నా మొహం!" అన్నాడు.

"నెల కిందట రోగికి రక్తదానం చేశాన్సార్!" అన్నాడు సుకుమార్.

"వ్వాట్! నువ్వే రోగిష్టివి- నువ్వింకోడికి రక్తదానమా! వెళ్ళు- తప్పు దిద్దుకో!"

"అంటే, నా రక్తం వెనక్కి తెచ్చేసుకోమంటారా?"

"సర్లే, తెలివి! ఇంకెప్పుడూ చెయ్యకని అర్థం!"

సిరింజి అట్లా పట్టుకుని నుంచోగా నుంచోగా కొంత రక్తం ఎక్కింది అందులోకి! టెక్నీషియన్ వెళ్ళిపోయాడు.

మిగతా బాధ లెట్లా ఉన్నా, ఈ సూదిపోట్ల బాధ భరించలేకపోతున్నాడతను రెండు రోజుల్నించి. పదకొండు గంటలకి డాక్టర్ రాగానే "నే పోతా! నా మానాన నన్నొదిలెయ్యండి. బాబోయ్!" అన్నాడతను.

డాక్టరు, "అమ్మమ్మా! నువ్వంటూ ఉన్నంత కాలమూ నేనంటూ ఉండక తప్పదు! నేనంటూ ఉన్నంత కాలమూ నువ్వు రాక తప్పదు! నేను సర్వీసు మొదలుపెట్టింది ఇక్కడే. రెండేళ్ళయింది. ముచ్చట పడుతున్నావు కనక ఇంటికి వదుల్తున్నా! గంట కొకటి చొప్పున రోజంతా ఈ ఎఫిడ్రిన్ బిళ్ళ లేసుకుంటూండు. కొద్దిగా నీకు ఆయాసం ఉన్నట్టుంది. దానిగ్గూడా బ్రహ్మాండంగా పని చేస్తుందిది. అసలిది వారం రోజుల కోర్సు. కానీ, రేపు రా. ఈ రిజల్టు చూసి చెబుతాను" అన్నాడు.

ఎగిరి గంతేశాడు సుకుమార్. లింగపాలెం చేరాడు.

మర్నాడెళ్ళలేదు. అవే బిళ్ళలు వాడి వాడి, వారం తరవాత వెళ్ళాడు. డాక్టరన్నాడు: "మైగాడ్! నీ ఒంట్లో ఉన్న జబ్బేంటో తెల్సా? ఇంటర్నేషనల్ కోడ్ నంబర్ నాలుగొందల ఇరవయ్యారు!"

అయోమయంగా చూశాడు సుకుమార్. "థాంక్యూ, సార్...కానీ అదేంటి, సార్, రోగి భాషలో?"

"ఈమాత్రం తెలీదా?" అన్నట్టు మొహం పెట్టి డాక్టరన్నాడు: "అంటే,నా, ఫెరింజైటిస్! చాలా తీ ఈఈఈ వ్రంగా ఉంది. మందులు వాడకు. ఏమీ తినకు! రెండ్రోజు లాగి రా- పో!"

కాళ్ళీడ్చుకుంటూ లింగపాలెం చేరాడు సుకుమార్. పిసుగప్పు, తక్కు రోగి మళ్ళ నాలుగు మెతుకులు- ఆకలంటూ ఉందని అనిపించినప్పుడు- కతికాడు. మందులు మానెయ్యటంతో రోగం పైకి తన్నుకొచ్చింది.

వారం తరవాత ఏడుపు మొహంతో మళ్ళీ ఏలూ రెళ్ళాడు సుకుమార్. డాక్టర్ విసుక్కున్నాడు: "నీకు లంగ్స్‌లో గాల్లేదు! నాళాల్లో రక్తం లేదు. అసలు బుర్రలో గుంజే లేదు! ఎందుకంటే, రెండ్రోజుల తరవాత రమ్మంటే వారం తరవాత వచ్చావు కాబట్టి! సరే, ఇదిగో నా ప్రిస్క్రిప్షను. నీ రోగం పేరిహ అడక్కు. ఈ దెబ్బతో మాత్రం ఉంటమో, ఊడిపోవటమో తేలాల్సిందే!" అన్నాడు.

"నేనా?" అన్నాడు సుకుమార్ కంగారుగా.

"కాదు- రోగం!" అన్నాడు తాపీగా డాక్టరు.

డాక్టరిచ్చిన చీటీ అందుకొని ప్రిస్క్రిప్షన్ చూశాడు సుకుమార్. పారా సెటమాల్ బిళ్ళలు రోజుకు మూడు. పథ్యం ఉంది- ద్రవపదార్థాలు మాత్రమే!

తెల్లబోయాడు సుకుమార్! అతనికి తెలివి తప్పినంత పనైంది. ఈ మందులు మొదట్లో లింగపాలెం డాక్టరిచ్చినవే అనే విషయం స్ఫురించగానే అతనికి చిర్రెత్తుకొచ్చింది.

మతి పోయి, పిచ్చెక్కినట్టయి, ఏడుపు మొహంతో ఇంటికి చేరాడు సుకుమార్!

** ** **

తన మిత్రుడి దగ్గరి కొచ్చాడు సుకుమార్. పశ్చాత్తాపంతో తన కథనంతా వెళ్ళబుచ్చాడు. అంతా విని కేశవరావు, "ఈ రాత్రికి ఈ పొట్లం వేసుకో! నక్స్ మాత్ర లిస్తున్నాను. ఇవి ఓ మూడు రాత్రుళ్ళేసుకుని నా క్కనిపించు" అన్నాడు.

ఆ మందులు వాడాడు సుకుమార్. నాలుగో రోజుకి ఆశ్చర్యంగా చాలా తేలిగ్గా అనిపించింది ఒంట్లో. బాధలు సగానికి సగం తగ్గాయి. పథ్యం లేకపోవటం వల్ల, తిండి ఎంతో కొంత తింటూంటం వల్ల నీరసం తగ్గింది.

కేశవరావే వచ్చి అన్నాడు: "కూర్చుని మెదడుతో మాత్రమే పనిచేసే చాలా మంది కొచ్చే రోగమే నీకూ వచ్చింది. అసలిది రోగం కాదు. శరీర భాగాల అస్తవ్యస్త పరిస్థితి. దీన్ని తట్టుకోలేక చాలా మంది అనేక వ్యసనాలకి బానిస లవుతారు. నీ అదృష్టం కొద్దీ నువ్వింకా ఆ స్థితిలోకి రాలేదు. అసలు ప్రతి వైద్యానికీ ఒక ప్రత్యేక తంటూ ఉంటుంది. శరీర తత్త్వాన్ని అవసరమైతే తల్లకిందులుగా మార్చగలిగేంత శక్తి కలిగింది హోమియోపతి. రోగం ప్రవేశించిన కొత్తలో ఈ వైద్యాన్ని పాటిస్తే, లవణాల తాలూకు చిన్న చిన్న మోతాదులే అత్యద్భుతంగా రోగాల్ని నిర్మూలించేస్తాయి. అణిచి పెట్టవు- గుర్తుంచుకో.

పిడుక్కూ బియ్యానికీ ఒకే మంత్రం అన్నట్టు, అన్ని రకాల కడుపు నెప్పులకీ ఒకే బిళ్ళల్ని మింగించటం. అంటే పైపై లక్షణాల్ని పరిశీలించి మందు సూచించటం- ఇది ఇంగ్లీషు వైద్యం లక్షణం. ఎంత గొప్ప వైద్య రాజులైనా వైద్య విధానానికి దాసులే కదా! నీ విషయంలో ఇప్పుడు జరిగిందిదే! దీనివల్ల రోగం తాత్కాలికంగా అణిగిపోతుంది. అయితే శస్త్ర చికిత్స లప్పుడు మాత్రం ఈ అల్లోపతీ అమోఘంగా పని చేస్తుంది. ఏరివిగా ఈ అల్లోపతిని ఆశ్రయించటం వల్ల ఒకసారి పని చేసిన మందులు అదే రోగానికి మళ్ళీ పని చెయ్యటానికి మొరాయిస్తున్నాయి. రోగి ఇంకా ఘాటైన మందుకు గురవుతున్నాడు. కొత్త కొత్త రోగా లొస్తున్నాయి. విచక్షణ లేకుండా 'సూది మందు ఇవ్వండి' అని డాక్టర్లని వేధిస్తున్న మనం, మనకి మనం అపకారం చేసుకుంటూ, విదేశీ మందుల కంపెనీలకి కోట్లకు కోట్లు పోస్తున్నాం. నెల రోజుల క్రితం కన్నా సగం తగ్గావు నువ్విప్పుడు. ఒక్క మాటలో చెప్పాలంటే, పీనుగు వయ్యావు నువ్వు! ఆదరా బాదరా ప్రేతకళొచ్చేసింది నీ మొహం లోకి! ఆ నాడే నా మాట వినుంటే, నీ కీ బాధ తప్పేది గదా!..."

మందులు జేబులో పెట్టుకుని, తేలిక పడ్డ మనసుతో ఇంటికి బయల్దేరాడు సుకుమార్! ●

